# సాక్షి
## పశ్చిమగోదావరి

బుధవారం । 3 । ఏప్రిల్ । 2024






**వలంటీర్ల రాజీనామాలు**

పేదలకు సేవలందించకుండా టీడీపీ, జనసేన కుట్ర రాజకీయాలను నిరసిస్తూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వలంటీర్లు రాజీనామా బాట పట్టారు. 8లో ▸



**నగదు, మద్యం సీజ్**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఏలూరు జిల్లాలో రూ.1.33 కోట్ల నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశారు. 8లో ▸

**రంజాన్ వేళలు**

| | ఇఫ్తార్ బుధవారం (సాయంత్రం) | సహరి గురువారం (ఉదయం) |
|---|---|---|
| భీమవరం | 6.24 | 4.37 |
| ఏలూరు | 6.26 | 4.35 |

## న్యూస్‌రీల్

### ఆరోగ్యశ్రీ బతికించింది



మెండు గోపాలకృష్ణను వైఎస్సార్‌సీపీలోకి స్వాగతిస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణంలోని 11వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త మెండు గోపాలకృష్ణ బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. గోపాలకృష్ణ ఆరోగ్యశ్రీలో గుండె శస్త్ర చికిత్స చేయించుకున్నారు. రూ.5 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తించింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి సమక్షంలో పార్టీలో చేరారు. సీఎం జగన్ తన ప్రాణాలు కాపాడారని, ఆయనకు రుణపడి ఉంటానన్నారు.

### ఇస్రో శిక్షణకు దండగర్ర విద్యార్థిని



దండగర్ర జెడ్పీ విద్యార్థిని రత్నకుమారిని అభినందిస్తున్న హెచ్‌ఎం చంద్రశేఖర్

తాడేపల్లిగూడెం రూరల్: ఇస్రో ప్రతీ ఏటా నిర్వహించే యువ శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమానికి మండలంలోని దండగర్ర జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మరపట్ల రత్నకుమారి ఎంపికైనట్లు స్కూలు ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూలులో విద్యార్థిని రత్నకుమారిని అభినందించారు. దేశ వ్యాప్తంగా 1.50 లక్షల మంది విద్యార్థులు ఇస్రో యువికా–2024 కార్యక్రమానికి దరఖాస్తు చేయగా, 350 మంది ఎంపికైనట్లు హెచ్‌ఎం చంద్రశేఖర్ వివరించారు. మే 12 నుంచి 25 వరకు శ్రీహరికోట సతీస్ ధావన్ స్పేస్ సెంటర్‌లో జరిగే శిక్షణ కార్యక్రమానికి రత్నకుమారి హాజరు కానున్నట్టు తెలిపారు. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికత మోడల్ రాకెట్ ప్రయోగాలపై నమూనాలు తయారు చేయడం, శాస్త్రవేత్తలతో ముఖాముఖీ, రిమోట్ సెన్సింగ్, డీప్ స్పేస్ నెట్‌వర్క్, రేడియో టెలిమెట్రీ ట్రాకింగ్, స్పేస్ ప్రోబ్స్, రోవర్లు, లాండర్లపై అవగాహన, గ్రహాల మినరాలజీ, మ్యాపింగ్ తదితర అంశాలపై శిక్షణ తీసుకోనున్నట్టు వివరించారు. రత్నకుమారిని సర్పంచ్ పిల్లా రాంబాబు, ఎంపీటీసీ వీరమళ్ల వెంకన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

### బాల్య వివాహాలను అరికట్టాలి



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు

తాడేపల్లిగూడెం (టీటీసీ): బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు అన్నారు. లీగల్ అవేర్‌నెస్ క్యాంపు మంగళవారం ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఐసీడీఎస్ సిబ్బంది ఇటీవల కాలంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

### ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రానున్న ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి, గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో కీర్తన కల్చరల్ సొసైటీ కళాజాత బృందం ప్రయాణికులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో 79.77 శాతం పోలింగ్ నమోదు కాగా జిల్లాలో 83.75 శాతం నమోదయ్యిందన్నారు. అత్యల్పంగా ఏలూరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 68.10 శాతంగా నమోదయిందని, ఇది రాష్ట్ర సగటు కన్నా తక్కువని గుర్తు చేశారు. దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువ ఓటర్లు పోలింగ్ ప్రక్రియలో తక్కువ భాగస్వామ్యం కావడమన్నారు. ఓటింగ్ శాతం పెంచే విధంగా కలెక్టర్ ప్రణాళికను ఆమోదించారని దానిలో భాగంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నామని డీపీఓ చెప్పారు.

# పింఛను కోసం పడిగాపులు

- సచివాలయానికి వెళ్లి క్యూలైన్‌లో పింఛన్ తీసుకోవాల్సిందే..
- పంపిణీకి అధికారుల ఏర్పాట్లు
- కేవలం నాలుగు వేల మంది రోగులకు మాత్రమే ఇంటి వద్ద పంపిణీ
- చంద్రబాబు కుట్రతో పడిగాపులు పడాలని వాపోతున్న లబ్ధిదారులు
- ఐదేళ్లుగా ఇంటి వద్దే పింఛన్లు అందిస్తూ వచ్చిన వలంటీర్లు

## మళ్లీ చంద్రబాబు చీకటి రోజులు



టీడీపీ ప్రభుత్వంలో తాడేపల్లిగూడెంలో పింఛన్ల కోసం పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు (ఫైల్)



జగన్ పాలనలో ఇంటి వద్దే పింఛన్ పంపిణీ (ఫైల్)

సాక్షి, భీమవరం: ప్రతీ నెల ఒకటో తేదీన తెల్లవారక ముందే ఇంటి వద్దే చేతికందుతున్న పింఛన్ సొమ్ములు చూసి మురిసిపోయిన అవ్వాతాతలకు మళ్లీ పాతరోజులు గుర్తొస్తున్నాయి. చంద్రబాబు కుట్రతో వలంటీర్ల సేవలు నిలిచిపోగా గతంలో మాదిరి సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీకి అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. అనారోగ్య సమస్యలతో మంచం పట్టిన కేవలం నాలుగు వేల మందికి మాత్రమే ఇళ్ల వద్ద అందజేయనున్నారు. మిగిలిన వారు పింఛన్ సాయం పొందాలంటే వ్యయ ప్రయాసలకోర్చి కోసం సచివాలయానికి వెళ్లాల్సిందే.

**టీడీపీ హయాంలో వారం రోజులు ఎదురుచూపులు**

వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, ఒంటరి మహిళలు, తదితర వర్గాల వారికి ప్రతీనెల ప్రభుత్వం సామాజిక పింఛన్లు అందిస్తుంది. టీడీపీ హయాంలో ఇచ్చే ఆ అరకొర పింఛన్ ఎప్పుడు వస్తుందో తెలీదు. ఒక్కోసారి వారం రోజులకు పైగా ఎదురుచూపులు చూడాల్సి వచ్చేది. దివ్యాంగులు, వయస్సు పైబడిన వారు, రోగులు పింఛన్ సొమ్ములు కావాలంటే పంచాయతీ కార్యాలయానికి వెళ్లి పడిగాపులు పడి తెచ్చుకోవాల్సి వచ్చేది.

**జగన్ పాలనలో తెల్లవారుజామునే పంపిణీ**

అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ కోసం లబ్ధిదారుల ఎదురుచూపులకు చెక్ పెట్టారు సీఎం జగన్మోహన్‌రెడ్డి. జిల్లాలోని 535 సచివాలయాల పరిధిలోని 9,260 మంది వలంటీర్లు ప్రతీనెల 1వ తేదీ సూర్యోదయానికి ముందే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వసాయం అందిస్తున్నారు. జిల్లాలో 2,36,722 వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. 69.47 కోట్ల సాయం అందిస్తోంది. గత నెల 1వ తేదీ ఉదయం ఆరు గంటల సమయానికే జిల్లాలో 10శాతం మంది లబ్ధిదారులకు వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయగా, 10 గంటలకు 46 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 67 శాతం, సాయంత్రం ఐదు గంటలకు 80 శాతం, 8 గంటల సమయానికి దాదాపు 90 శాతం మంది పింఛన్లు అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఎవరైనా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుంటే మానవతా దృక్పథంతో వలంటీర్లు వారి చెంతకు వెళ్లి మరీ పింఛన్ సాయం అందించేవారు.

**రేపటి నుంచి పాత పద్ధతిలోనే..**

టీడీపీ బ్యాచ్ ఫిర్యాదు నేపథ్యంలో వలంటీర్ల సేవలపై ఈసీ ఆంక్షలు విధించడంతో ఏప్రిల్‌కు గాను పింఛన్ల పంపిణీ మొదలుకాలేదు. పాత పద్ధతిలో గురువారం నుంచి సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీకి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రతి సచివాలయంలోని సిబ్బంది రెండు బృందాలుగా విడిపోయి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు పంపిణీ చేయనున్నారు. లేవలేని స్థితిలో ఉన్న రోగులు సుమారు నాలుగు వేల మంది ఉన్నారని, వారికి మాత్రం ఇళ్ల వద్దకు వెళ్లి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా సచివాలయాల వద్ద తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

### పడిగాపులు పడాల్సిందే



జగన్ బాబు వచ్చాక పింఛన్ సొమ్ముల కోసం పంచాయతీ గుమ్మంలోకి వెళ్లలేదు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్ పింఛన్ సొమ్ములు చేతిలో పెట్టి వెళ్లేవారు. ఈ నెల పింఛన్ కోసం పంచాయతీ వద్దకు వెళ్లాలంటున్నారు. అక్కడ పడిగాపులు పడి పింఛన్ తీసుకోవాలంటే భయమేస్తోంది.

– నర్శె అనసూయ, వాలమర్రు, పాలకొల్లు మండలం

### రాజకీయాలు చెప్పడం లేదు



నెలనెల పింఛన్ అందించే వలంటీర్లు మాకు మేలు చేసేవారు. రాజకీయాలు గురించి చెప్పేవారు కాదు. ఇంటికి వచ్చి పెన్షన్ ఇస్తుంటే కుట్రలు చేసి చంద్రబాబు అడ్డుకోవడం చాలా దారుణం. వృద్ధులను రాజకీయలకు బలి చేస్తున్నారు.

– కె. చంటిబాబు, 10 వార్డు, భీమవరం

### వలంటీర్ వస్తే ఒకటో తేదీ అని లెక్క



అక్కడికి ఇక్కడికి తిరగడం ఎప్పుడో మర్చిపోయాం. నాకు వృద్ధాప్య పింఛన్ ప్రతి నెలా ఠంచన్‌గా మా వలంటీర్ ఇంటికి పట్టుకొచ్చి ఇచ్చేవాడు. వలంటీర్ ఇంటికి వచ్చాడంటే ఒకటో తేది వచ్చిందని మాకు లెక్క. గతంలో పింఛన్ కోసం పంచాయతీ ఆఫీస్‌లో చెట్ల కిందకు పడిగాపులు కాసేవాళ్లం. ఈ ఐదేళ్ల నుంచి మాకు ఆ ఇబ్బంది లేదు. మళ్లీ పాతరోజులు వస్తున్నాయంటే బాధేస్తోంది.

– పెరుమాళ్ల నాంచారమ్మ, మొగల్తూరు

### ఉదయాన్నే అందించేవారు



ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ వచ్చి నాకు, నా భార్యకు పింఛన్ సొమ్ము ఇచ్చేవారు. ఈ నెల నుంచి వలంటీర్ కాకుండా పంచాయతీలో పింఛన్ ఇస్తారని చెప్పారు. మాలాంటి వృద్ధులు అక్కడకు ఎలా వెళ్లాలి, ఎవరు తీసుకువెళతారు. ప్రతిపక్షపార్టీలు వలంటీర్ ద్వారా పింఛన్ ఇవ్వకుండా అడ్డుకోవడం బాలా బాధాకరం.

– కన్నేడి మునలయ్య, కన్నేడి సుభద్రమ్మ, కె.సముద్రపుగట్టు, అత్తిలి మండలం

### పాత రోజులు గుర్తొస్తున్నాయి



మా లాంటి వృద్ధులకు వలంటీర్ ద్వారా అందిస్తున్న సేవలు మరువలేనివి. ఒకటో తేదీన వలంటీర్ వచ్చి రూ.3 వేలు అందించేవారు. ఈ నెల నుంచి గ్రామ సచివాలయంలో ఇస్తారని చెబుతున్నారు. అక్కడ గంటల తరబడి, రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉంటుంది. దీనివల్ల మాలాంటి వృద్ధులు తీవ్ర అవస్థలు పడాలి.

– గూడూరి లక్ష్మణరావు, కె. సముద్రపుగట్టు, అత్తిలి మండలం

## అభివృద్ధికి అండగా నిలవాలి



నారినమెరకలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడాల గోపి ఎన్నికల ప్రచారం

యలమంచిలి: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలబడాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. మండలంలోని నారినమెరకలో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఆయన తన భార్య మంగతాయారు, కుమారుడు సాయి బాలాజీలతో కలిసి పి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మంచిని వివరించారు. ప్రభుత్వ పథకాలన్నీ ఎలాంటి సిఫార్సులకు, అవినీతికి ఆస్కారం లేకుండా వలంటీర్ల ద్వారా మీ ఇంటికి రావాలంటే ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ వలవల లక్ష్మి, ఎంపీటీసీ ఇనుకపల్లి శ్రీధర్‌వర్మ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డి వసంతం, ఉప సర్పంచ్ వడ్డి శేఖర్‌బాబు సొసైటీ చైర్మన్‌లు చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, గుర్రాల వెంకట్రావు, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, పార్టీ నాయకులు వలవల సత్యధర్మారావు, దాట్ల సత్యనారాయణరాజు, రుద్రరాజు శివరామరాజు, వడ్డి నరసింహారావు, పుల్లల నరేష్, కొంబత్తుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**



రాయలంలో మాట్లాడుతున్న విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: సార్వత్రిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. భీమవరం మండలంలోని రాయలం, కొమరాడ, అనాకోడేరు, ఎల్‌వీఎన్ పురం గ్రామాలలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీలు గత 58 నెలల్లోనే 99.5 శాతం నెరవేర్చారన్నారు. ఇవ్వని హామీలు కూడా అమలు చేసి రాజకీయాల పట్ల ప్రజల్లో విశ్వసనీయత నెలకొల్పారన్నారు. కరోనా సమయంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో 33 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించి సొంతింటి కల నెరవేర్చారన్నారు. పెన్షన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి, విద్యా కానుక, విదేశీ విద్య, వసతి దీవెన లాంటి అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేసి రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు.

**మళ్లీ జగన్ వస్తేనే సంక్షేమం కొనసాగింపు**

నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తున్నామని, యనమదుర్రు డ్రైయిన్‌లపై 3 వంతెనలకు అప్రోచ్‌ల నిర్మాణానికి రూ. 36 కోట్లు మంజూరు చేయించామని చెప్పారు. గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు అవసరమైన చోట ఓహెచ్‌ఆర్ నిర్మించేలా పనిచేశామన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, నియోజకవర్గ ఇన్‌చార్జి మోటుపల్లి గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు కేతా నాగబాబు, జుత్తిగ కనకదుర్గావరప్రసాద్, వీరవల్లి శ్రీనివాస్, మైనపు వెంకటేశ్వరరావు, రాట్నాల రామకృష్ణస్వామి, తోట నాగు తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణమే జగన్ లక్ష్యం



శాలివాహన ఆత్మీయ సమావేశంలో మంత్రి కొట్టును సన్మానిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సమసమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక కుమ్మరిపేటలో కుమ్మరి శాలివాహన వర్గీయులతో ఆత్మీయ సమావేశాన్ని మంగళవారం సాయంత్రం కుమ్మరి సంఘం నాయకులు కొలుకులూరి ధర్మరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణం, నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందన్నారు. శాంతిభద్రతలు అమలుకు తాను చేసిన కృషి వల్ల పోలీసు అధికారులు సహకారం అందించారన్నారు. వ్యాపారరంగంలో దేశస్థాయిలో పేరుగాంచిన తాడేపల్లిగూడెం పట్టణాన్ని విద్యారంగంలో జాతీయస్థాయిలో నిలబెట్టామన్నారు. పట్టణాన్ని, నియోజకవర్గాన్ని 2004లో ఎమ్మెల్యేగా అప్పటి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో, 2019 నుంచి ఇంతవరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టించామన్నారు. ఐదేళ్ళు మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న వ్యక్తి పట్టణాన్ని అధోగతి పాలు చేశారన్నారు. టీడీపీ, బీజేపీ కూటమి నుంచి గెలిచిన పైడికొండల మాణిక్యాలరావుకు వ్యతిరేకంగా ఉండి పట్టణాన్ని అభివృద్ధికి దూరం చేశారని ఆరోపించారు. తన వల్లే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని నమ్మినవాళ్ళు తనకు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, చెన్నా జనార్దన్, కర్రి భాస్కరరావు, పసలపూడి వాసు, అడ్డాల నర్సింహరావు, ఆరమిల్లి రవి, మునగాల బాబ్జి, గురజాడ బ్రహ్మాజీ, దింటకుర్తి లీలావతి, బోణం విజయనిర్మల, చామన సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడుగడుగునా టీడీపీ అడ్డంకులు

**మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు**



పాలమూరులో మహిళలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: కరోనా, తుపానుల సమయంలో ప్రజలను పట్టించుకోని టీడీపీ కూటమి ఆచంట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి అడుగడుగునా అడ్డుతగులుతూ వచ్చిందని మాజీ మంత్రి , వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఆయన పాలమూరులో ఎన్నికల పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ కూటమి కులమతాలను రెచ్చగొట్టి గ్రామాలలో ఎన్ని అడ్డంకులు కల్పించినా నియోజకవర్గాన్ని సంక్షేమం, అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలిపామని నేడు టీడీపీ నాయకులు ఓటమి భయంతో అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డికి స్వచ్ఛందంగా మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. పాలమూరులో నాగెల్లమెరక, చెన్నాడచెర్వు, కాకరవారిపాలెం, వెర్మ కాలనీలలో ఆయన ఎన్నికల పాదయాత్ర నిర్వహించారు. మహిళలు హారతులు పడుతూ పూలవర్షం కురిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జడ్పీటీసీ కర్రి గౌరీసుభాషిణి, మండలపార్టీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, ఎస్సీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొర్రా రవికుమార్, దొంగ దుర్గా ప్రసాద్, బహుజన కులాల నాయకుడు చింతపల్లి గురు ప్రసాద్, సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, ఎంపీటీసీ పెచ్చెట్టి నరశింహమూర్తి, సొసైటీ అధ్యక్షుడు కలిదిండి సుబ్రహ్మణ్య రాజు, సీనియర్ నాయకులు డాక్టర్ దండు రామచంద్రరాజు, కాపు నాయకులు చిక్కాల శివయ్య, ఆళ్ల శ్రీను, బీసీ సెల్ నాయకుడు గుడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు ఎన్నికల నియమావళి పాటించాలి

**కలెక్టర్ సుమిత్ కుమార్**



బ్యాంకర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం (ప్రకాశంచౌక్): ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలుకు బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించి బ్యాంకుల నుంచి సమాచారాన్ని అందజేయడంపై జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్–324 ప్రకారం ఎన్నికల ప్రచారంలో అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించి బ్యాంకుల నుంచి సమాచారం పొందవచ్చన్నారు. గత రెండు నెలల్లో రూ.95 వేలకు మించి డిపాజిట్ లేదా ఉపసంహరణకు సంబంధించి సరైన కారణం లేని లావాదేవీల సమాచారాన్ని అందజేయాలని కోరారు. నియోజకవర్గంలోని అనేక మంది వ్యక్తుల ఖాతాలకు ఒక బ్యాంకు ఖాతా నుంచి ఆర్‌టీజీఎస్ ద్వారా ఎలాంటి పూర్వాపరాలు లేకుండా అసాధారణంగా బదిలీలకు సంబంధించిన వివరాలు అందజేయాలన్నారు. సీఈఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న విధంగా అభ్యర్థులు, జీవిత భాగస్వామి, అతనిపై ఆధారపడిన వారి బ్యాంక్ ఖాతా నుంచి రూ.లక్ష విత్ డ్రా చేసిన వారి వివరాలను పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, లీడ్ బ్యాంకు మేనేజరు ఎ.నాగేంద్ర ప్రసాదు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గా ప్రసాదు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసు కవాతు

ఆకివీడు: ఎన్నికలను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆకివీడు రూరల్ సీఐ సత్యనారాయణ చెప్పారు. మండలంలోని అజ్జమూరు, కుప్పనపూడి, గుమ్ములూరు, కోళ్లపర్రు గ్రామాల్లో మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్ని గుర్తించామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు కృషి చేస్తామన్నారు. కవాతులో .నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు

భీమవరం (ప్రకాశంచౌక్): వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు వాళ్ల ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించాలని ఆయా రిటర్నింగ్ అధికారులను కలెక్టరు సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వయోవృద్ధులకు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగంపై పలు సూచనలు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద గుర్తింపు పొంది నమోదైన రాజకీయ పార్టీల గుర్తులు కేటాయింపులు, నామినేషన్లు, పత్రాలు పరిశీలన, ఉపసంహరణలపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం ఉన్న విభిన్న ప్రతిభావంతులకు సదరం ధ్రువీకరణ పత్రం ఆధారంగా, గర్భిణులు, అంధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఫారం 12 దరఖాస్తును నమోదు చేసి, ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు. అభ్యర్థులు క్రిమినల్ కేసుల విషయంలో అఫిడవిట్‌లో పొందు పరచారో లేదా పరిశీలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### వలంటీర్లపై అక్కసుతోనే చంద్రబాబు కుట్ర

**జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ**

**ఏలూరు (మెట్రో):** అవ్వాతాతలకు సకాలంలో పింఛన్లు అందకుండా బాబు అండ్ కో కుట్ర పన్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ విమర్శించారు. 2019 సంవత్సరంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గ్రామ, వార్డు వలంటీర్ అనే గొప్ప వ్యవస్థను ప్రవేశ పెట్టారని, కానీ నేడు బాబు అండ్ కో కుటిల రాజకీయాలకు పాల్పడి ఈ వ్యవస్థను ఎన్నికల సంఘం ద్వారా అడ్డుకుని అవ్వా తాతలకు, పేదలకు అన్యాయం చేస్తోందన్నారు. చంద్రబాబుకు అధికార కాంక్ష తప్ప ప్రజలపై ప్రేమ లేదని, అధికారం కోసం ఎంతకైనా దిగజారే వ్యక్తి అన్నారు. ఎన్నికల్లో సొంతంగా పోటీచేసే సత్తా లేక కూటమిగా ఏర్పడ్డారని విమర్శించారు. ఎన్నికల కమిషన్‌కు వలంటీర్లపై తప్పుడు ఫిర్యాదులు ఇప్పిస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగనన్న పాలనను చూసి ఓర్వలేక నేడు పవన్ కల్యాణ్ మహిళా వలంటీర్లను, మహిళలను లక్ష్యంగా చేసుకుని అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ రీల్ హీరో అని, సీఎం జగన్ రియల్ హీరో అని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో వలంటీర్లు చేస్తున్న సేవలను సంఘ విద్రోహ శక్తులతో పోల్చిన పవన్ కల్యాణ్‌కి రానున్న 2024 ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్ని రాజకీయాలు, కుట్రలు, కుతంత్రాలు చేసినా మళ్లీ గెలిచేది వైఎస్ జగనేనని, జగన్ గెలుపు ప్రతి పేదవాడి గెలుపు అని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ స్పష్టం చేశారు.

### మద్యం పట్టివేత

**కైకలూరు:** మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఓ వ్యక్తి నుంచి 80 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై టి.రామకృష్ణ మంగళవారం చెప్పారు. శృంగవరప్పాడు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా దండిబొట్ల సత్యనారాయణ అనే వ్యక్తి నుంచి మద్యం సీసాలు లభించాయన్నారు. అతనిపై కేసు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో మద్యం విక్రయాలు చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

### గురుకులాల్లో ప్రవేశాల దరఖాస్తుల గడువు పెంపు

**ముసునూరు:** గురుకుల విద్యాలయాల్లో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు ముసునూరు బాలికల గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ కొండాబత్తుల ప్రవీణ చెప్పారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రవేశాల వివరాల సంబంధిత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ మార్చి 31తో ముగియగా, తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈ నెల 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఏలూరు జిల్లాలోని ముసునూరు (బాలికలు), నాగిరెడ్డిగూడెం (బాలికలు), అప్పలరాజుగూడెం (బాలురు) గురుకులాల్లో 5వ తరగతిలో 80 చొప్పున 240 సీట్లు, 6, 7, 8 తరగతుల్లో ఖాళీలను బట్టి ప్రవేశాలు కల్పిస్తామన్నారు.

# వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

- పచ్చబ్యాచ్ వేధింపులు, కుట్రతో మనస్తాపం
- జిల్లాలో 379 మంది వలంటీర్ల రాజీనామా
- ఎన్నికల సంఘం ఆంక్షలతో నిలిచిన సేవలు

**పేదలకు సేవలందించకుండా తెలుగుదేశం, జనసేన పార్టీలు చేసిన కుట్ర రాజకీయాలను నిరసిస్తూ వలంటీర్లు రాజీనామా బాట పడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో 376 మంది తమ బాధ్యతలను విడిచిపెట్టగా మిగిలిన వారు అదే కోవలో పయనించేందుకు సిద్ధమవుతున్నారు.**



పెంటపాడులో రాజీనామాలు చేసిన వలంటీర్లు



వీరవాసరంలో రాజీనామాలు చేసిన వలంటీర్లు

**సాక్షి, భీమవరం:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పురుడు పోసుకున్న వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది. సంక్షేమ ఫలాలు పేదల గడప చెంతకే చేరవేస్తుండటంతో పాటు కోవిడ్, విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచి ఎందరో ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. ప్రభుత్వానికి మంచి పేరుతెచ్చిన వలంటీర్ల సేవలు ప్రతిపక్ష పార్టీల నేతలకు వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. గోనె సంచులు మోసే అవేం ఉద్యోగాలు, ఇళ్లల్లో మగవాళ్లు లేనప్పుడు తలుపులు కొట్టి కొంపలు కూలుస్తున్నారంటూ వలంటీర్లపై చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. రాష్ట్రంలో మహిళల మిస్సింగ్‌కు వలంటీర్లే కారణమంటూ పవన్‌కల్యాణ్ విషం కక్కారు. ఇప్పుడు వారి అనుకూల వర్గంతో తప్పుడు ఫిర్యాదులు చేయించి వలంటీర్ల సేవలను అడ్డుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సిమ్ కార్డులు వెనక్కి**

జిల్లాలో 8,820 మంది వలంటీర్లు సేవలు అందిస్తుండగా ఈసీ ఆంక్షల నేపథ్యంలో గతంలో ప్రభుత్వం వారికి అందజేసిన ఫోన్, సిమ్‌కార్డులను అధికారులు వెనక్కి తీసుకుని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు స్వాధీనం చేస్తున్నారు. జిల్లాలో ఈ ప్రక్రియ ఇప్పటికే దాదాపు పూర్తి కావచ్చింది.

**మనస్తాపంతో రాజీనామాలు**

ప్రజలకు సేవ చేస్తున్న తమ పట్ల ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ఫిర్యాదులు చేసి వేధింపులకు గురిచేస్తుండటంపై వలంటీర్లు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. వారి వేధింపులు తాళలేక మూకుమ్మడిగా తమ వలంటీర్ ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తున్నారు. రెండు రోజుల్లో 379 మంది రాజీనామాలు చేయగా, వీరిలో పెనుగొండ మండలానికి చెందిన 140 మంది వలంటీర్లు ఉండగా, పెనుమంట్ర మండలంలో 60 మంది, వీరవాసరం మండలంలో 50 మంది, ఆచంట మండలంలో 34 మంది, పెంటపాడులో 25 మంది, గణపవరంలో 23 మంది, భీమవరం పట్టణంలో 24 మంది, పోడూరులో 20 మంది, ఉండిలో ఇద్దరు, కాళ్లలో ఒకరు ఉన్నారు. వీరి బాటలో మరికొందరు రాజీనామాలు చేసేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. మంగళవారం సాయంత్రం నాటికి వీరిలో 54 మంది రాజీనామాలను అధికారులు ఆమోదించారు. కుల, మత, వర్గాలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా నిష్పక్షపాతంగా పనిచేస్తున్న వలంటీర్లపై ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు విమర్శిస్తున్నారు.

### వేధింపులు భరించలేకపోతున్నాం



వలంటీర్లు ఎన్నికల సమయంలో ప్రభుత్వ కార్యక్రమాలు ఏమీ చేయకూడదు, ఎక్కడా పాల్గొనకూడదన్న ఈసీ మార్గదర్శకాలు పాటిస్తున్నాం. మా బంధువుల ఇళ్లకు వెళుతున్నా టీడీపీ, జనసేన నాయకులు మా వెంట వచ్చి ఫొటోలు తీసి మాపై ఫిర్యాదు చేస్తున్నారు. మమ్మల్ని స్వేచ్ఛగా బతకనివ్వడం లేదు. వారి వేధింపులు తట్టుకోలేక నా వలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేశా.

– పొట్ల నిహారిక, ఉణుదుర్రు, ఉండి మండలం

### చాలా ఇబ్బంది పెడుతున్నారు



టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన వారు వలంటీర్లను చాలా ఇబ్బంది పెడుతున్నారు. వారి ఫిర్యాదులపై తొమ్మిది మంది వలంటీర్లను తొలగించడం చాలా బాధేసింది. అధికారులు వాస్తవాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటే బాగుండేది. మేము ఏం చేయకపోయినా ఇంటి నుంచి బయటకు వస్తే చాలు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నామంటూ అల్లరి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు.

– డి.సూర్యకుమారి, వలంటీర్, ఉణుదుర్రు, ఉండి మండలం

### మానసిక క్షోభకు గురిచేశారు



ప్రతిపక్ష పార్టీల నాయకులు వలంటీర్లపై లేనిపోని అపవాదులు వేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. వలంటీర్ల సేవలు వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందన్న భయంతో మాపై అధికారులకు లేనిపోని ఆరోపణలతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈనెల పింఛన్లు అందకుండా అడ్డుకోవడం వలన పేదవర్గాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

– పూతినీడి హేమంత్ కుమార్, పెనుగొండ

### సంక్షేమం అందకుండా అడ్డుకున్నారు



వలంటీర్లుగా మేము ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే వచ్చాం. అలాంటిది టీడీపీ, జనసేన పార్టీలు మాపై ఆంక్షలు పెట్టించి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన సేవల నుంచి మమ్మల్ని దూరం చేయడం చాలా బాధనిపిస్తోంది. మొదటి నుంచి ప్రతిపక్ష పార్టీలు ఎప్పటికప్పుడు మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయి. అందుకే బయటకు వచ్చి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాం.

– రాపాక కుమార్, సచివాలయం– 2, చిన్నంవారిపాలెం

### బాధతోనే రాజీనామా చేశా



గత నాలుగున్నర ఏళ్లుగా వలంటీర్‌గా పనిచేశాను. నాకు కేటాయించిన 50 ఇళ్ల లబ్ధిదారులతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ ప్రభుత్వం ద్వారా వారి అభ్యున్నతికి పాటుపడ్డాను. అధికార పార్టీ నాయకులు మాతో ఏమీ రాజకీయాలు చేయించలేదు. అయినప్పటికీ విపక్ష పార్టీలు మాపై తప్పుడు ప్రచారం, రాజకీయాలు చేసి పింఛన్లు పంచకుండా అడ్డుకున్నారు. అందుకే వలంటీర్ పదవికి రాజీనామా చేశా.

– ముత్యాల వెంకటేష్, 39వ వార్డు, భీమవరం

### ఏం.. జిల్లా అధికారులనే తప్పుదోవ పట్టిస్తారా

- వీఆర్‌ఓ, ఆర్‌ఐపై ఏలూరు ఆర్డీఓ ఖాజావలీ ఆగ్రహం
- దెందులూరులో ప్రభుత్వ స్థలం ఆక్రమణపై విచారణ



దెందులూరులో వీఆర్వోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏలూరు ఆర్డీఓ ఖాజావలీ

**దెందులూరు:** ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారికే అనుకూలంగా వ్యవహరిస్తారా.. జిల్లా అధికారులనే తప్పుదోవ పట్టిస్తారా.. అంటూ ఏలూరు ఆర్డీఓ ఖాజావలీ దెందులూరు వీఆర్వో అనిరుధ్, ఆర్ఐ హేమపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. దెందులూరులోని టీటీడీ కల్యాణ మండపం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొందరు ఆక్రమించుకుని మెరక చేసి మురుగునీరు ప్రవహించకుండా బోదెలు పూడ్చి వేశారు. దీనిపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆర్డీఓ ఖాజావలి, మైనింగ్ శాఖ జిల్లా అధికారి రవి, ఇరిగేషన్ డీఈ అర్జున్, ఇరిగేషన్ జేఈ కిషోర్, దెందులూరు తహసీల్దార్ వి.జితేంద్ర, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. అధికారుల బృందం ఆక్రమించిన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ స్థలంలో 1622 క్యూబిక్ మీటర్ల మేర గ్రావెల్ వేసి మెరక చేశారని, తనిఖీ చేసే సమయానికి రూ.5.50 లక్షలు ఖరీదుగా నిర్ధారించారు. దీని విలువ ఇంకా పెరగవచ్చని మైనింగ్ శాఖ అధికారి రవి అంచనా వేసి అధికారులకు వివరించారు. దీనిపై ఆర్డీఓ మాట్లాడుతూ గతంలో విచారణ చేసిన సందర్భంలో జాయింట్ కలెక్టర్‌కు సైతం స్థానిక అధికారులు వాస్తవాలు చెప్పకపోవడాన్ని నిలదీశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కన్వర్షన్ కాకుండా అయిందంటూ ఎందుకు అవాస్తవాలు చెప్పారంటూ ఆర్ఐ, వీఆర్వోలను ప్రశ్నించారు. మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలన్నారు. తనిఖీపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. అలాగే ఆక్రమణదారులపై, వారికి సహకరించిన వీఆర్వో, ఆర్ఐలపై చర్యలు తీసుకుంటామన్నారు.

## 150 లీటర్ల సారా స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

**ద్వారకాతిరుమల:** జి.కొత్తపల్లిలో సారా తయారీ కేంద్రంపై మంగళవారం పోలీసులు దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, 150 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జి.కొత్తపల్లిలోని ఓ తోటలో సారా కాస్తున్నట్టు సమాచారం అందుకున్న ఎస్సై సతీష్ సిబ్బందితో కలిసి ఆ కేంద్రంపై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో మానె శివరామ్, ముత్తింటి శివరామకృష్ణలను అదుపులోకి తీసుకుని, వారి నుంచి సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. భీమడోలు సీఐ బీబీ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో సిబ్బంది ఎస్.శ్రీనివాసరావు, ఎస్.మురళీ, జయప్రకాష్, రాఘవులు, భీమడోలు హెచ్‌సీ ఎంఎన్‌డీ ప్రసాద్ పాల్గొన్నారు.



జి.కొత్తపల్లి తోటలో దాడుల్లో ఎస్సై సతీష్, సిబ్బంది

## కూటమి క్రికెట్ కిట్ల పట్టివేత



వదర్లపాడు వద్ద తనిఖీలో పట్టుబడిన బ్యాట్‌లు, టీడీపీ, జనసేన, బీజేపీ కండవాలు, జెండాలు

**కైకలూరు:** కూటమి పార్టీలకు ఓటమి భయం పట్టుకుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకోడానికి బహుమతుల ఎర వేస్తోంది. కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన వినయ లోకేష్ వర్మ కారులో మార్చి 31న ఎంఆర్‌ఎఫ్ కంపెనీకి చెందిన 9 క్రికెట్ బ్యాట్లు, 15 వికెట్లు, ఐదు క్రికెట్ బాల్స్ లభించాయి. వీటితో పాటు జనసేన, బీజేపీ, టీడీపీకి చెందిన 200 కండువాలు, జనసేనకు చెందిన 10 జెండాలను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జి సీహెచ్ రంగారావు వదర్లపాడు సెంటర్‌లో చేసిన తనిఖీలో పట్టుకున్నారు. ఎన్నికల అధికారుల ఆదేశాలతో రూరల్ ఎస్సై టి.రామకృష్ణ మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మామ హత్య కేసులో అల్లుడి అరెస్ట్

**జంగారెడ్డిగూడెం:** మామపై యాసిడ్ పోసి హత్య చేసిన అల్లుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర చెప్పారు. స్థానిక సీఐ కార్యాలయం వద్ద మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. లక్కవరానికి చెందిన ప్రగఢ నాగేశ్వరరావు (63)కు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె కృష్ణవేణికి, రంగిశెట్టి రమేష్‌కు 30 ఏళ్ల క్రితం వివాహం చేశాడు. వీరికి ఇద్దరు సంతానం. మద్యానికి బానిసైన రమేష్ తరచూ కృష్ణవేణితో గొడవపడుతుండేవాడు. ఈ క్రమంలో ఏడాది క్రితం కృష్ణవేణి లక్కవరంలోని పుట్టింటికి వచ్చేసింది. కాపురానికి రావాలని భార్య కృష్ణవేణిని భర్త రమేష్ ఎన్నిసార్లు పిలిచినా ఆమె వెళ్లలేదు. భార్య కాపురానికి రాకపోవడానికి కారణం తన మామ నాగేశ్వరరావు కారణమని భావించి, కోపంతో నాగేశ్వరరావును చంపాలనే ఉద్దేశంతో రమేష్ మార్చి 31వ తేదీ ఆదివారం రాత్రి నాగేశ్వరరావుపై యాసిడ్ పోసి మోటార్‌సైకిల్‌పై పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావును జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం నాగేశ్వరరావు మృతి చెందాడు. ఈ ఘటనపై లక్కవరం ఎస్సై టి.సుధీర్ కేసు నమోదు చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సీఐ పి.రాజేష్ నేతృత్వంలో లక్కవరం ఎస్సై టి.సుధీర్, తడికలపూడి ఎస్సై జయబాబు గాలింపు చర్యలు చేపట్టారు. పుట్లగట్లగూడెం నీలాలమ్మ గుడి సమీపంలో నిందితుడు రమేష్‌ను మంగళవారం అరెస్టు చేశామని, బుధవారం కోర్టులో హాజరుపరుస్తామన్నారు. సీఐ పి.రాజేష్, ఎస్సైలు సుధీర్, జయబాబులతో పాటు హెచ్‌సీలు రాజేంద్రప్రసాద్, కె.శ్రీనివాసరావు, పీసీలు నరేష్, సత్యనారాయణ, మణికుమార్, ప్రకాష్‌లకు రివార్డులకు సిఫార్సు చేయనున్నట్లు డీఎస్పీ చెప్పారు.

# అభివృద్ధి, సంక్షేమానికి అండగా ఉండండి

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- కొత్తపూసలమర్రులో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు



కొత్తపూసలమర్రులో జనసేన, టీడీపీ నాయకులకు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం అర్బన్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని, మనమంతా ఆయనకు అండగా ఉంటే దేశ ప్రగతిలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని కొత్తపూసలమర్రు గ్రామంలో మంగళవారం టీడీపీ, జనసేనకు చెందిన సుమారు 100 మందికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి ఆకర్షితులై జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. చంద్రబాబు తన కూటమితో మరోసారి ప్రజలను ఏమార్చి మోసం చేసి అధికారం చేపట్టేందుకు వస్తున్నాడని, చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు మనమంతా అండగా ఉంటే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో బస్వాని దుర్గాప్రసాద్, నాగరాజు, ఏడుకొండలు, కుశరాజు, సంగాని రాజబాబు, పూర్ణ, తిరుమాని ఏసు, కొల్లాటి రుబిష్, వెంకటకృష్ణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎస్.నాగేశ్వరరావు, కొండయ్య, బస్వాని ఏడుకొండలు, వాటాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ జల్లా కొండయ్య, ఎంపీటీసీ సభ్యులు తిరుమాని తులసీరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.1.33 కోట్ల విలువైన నగదు, మద్యం సీజ్

- సువిధ ద్వారా 443 అభ్యర్థనలకు అనుమతులు
- జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్





జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్, నాచుకుంట వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఏలూరు (మెట్రో):** ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రూ.133.68 లక్షల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేసినట్లు జిల్లా కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ మంగళవారం చెప్పారు. వీటిలో రూ.47.54 లక్షలు నగదు కాగా, రూ.81.75 లక్షల విలువైన మద్యం, రూ.3.86 లక్షల విలువైనవి ఇతర వస్తువులు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ఏలూరు కలక్టరేట్‌లో జిల్లా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా మొత్తం 705 అభ్యర్థనలు రాగా, వాటిలో ఇంతవరకూ 443 అనుమతులు జారీ చేయగా, మరో 17 పరిశీలనలో ఉన్నాయన్నారు. సరైన రీతిలో దరఖాస్తు చేయబడని 245 తిరస్కరించామన్నారు. సి-విజిల్ ద్వారా 214 ఫిర్యాదులు అందగా, వాటిలో 121 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మరో 93 ఎన్నికలకు సంబంధం లేని ఫిర్యాదులు తిరస్కరించామన్నారు. మీడియాలో ఎన్నికల ఉల్లంఘనలకు వచ్చిన 71 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. స్వీప్ కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటివరకు 1,715 కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

**ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.11.39 లక్షల నగదు స్వాధీనం**

ఉంగుటూరు/గణపవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఉంగుటూరు నియోజకవర్గంలోని ఉంగుటూరు, గణపవరం, నిడమర్రులలో స్టాటిక్ సర్వే లైన్స్ టీమ్, ఎఫ్ఎస్‌టీ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో రూ.11,39,700 నగదు సీజ్ చేసినట్లు ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి చెప్పారు. స్వాధీన పరచుకున్న నగదును స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించామన్నారు. గణపవరం ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, ఎఫ్ఎస్‌టి అధికారి టిఎల్ సరస్వతి గణపవరం శివారు సరిపల్లెలో చేసిన తనిఖీల్లో 2.45 లక్షల నగదు సీజ్ చేశారు. నగదు తీసుకువెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.



తనిఖీల్లో పట్టుబడ్డ సొమ్మును స్వాధీనం చేసుకుంటున్న సత్యవేణి

**కామవరపుకోటలో రూ.76,600 స్వాధీనం**

కామవరపుకోట: కామవరపుకోట కొత్తూరులో ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో చింతలపూడికి చెందిన ఓ వ్యక్తి నుంచి రూ.76,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సత్యవేణి చెప్పారు. చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఎస్టీ అధికారి మహమ్మద్ మోహిద్దీన్ చేసిన తనిఖీల్లో పట్టుబడిన ఈ సొమ్మును తహసీల్దార్ జేవీఆర్ రమేష్, తడికలపూడి ఎస్సై జయబాబు ఆధ్వర్యంలో సత్యవేణికి అందజేశారు.



జంగారెడ్డిగూడెంలో వాహన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదుతో ఎఫ్ఎస్‌టీ బృందం

**జంగారెడ్డిగూడెంలో రూ.1.70 లక్షల నగదు సీజ్**

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం జాతీయ రహదారిపై ఎఫ్ఎస్‌టీ బృందం మంగళవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో కొయ్యలగూడెం నుంచి జంగారెడ్డిగూడెం మీదుగా వెళుతున్న కారును తనిఖీ చేయగా రూ.1.70 లక్షల నగదును గుర్తించినట్లు ఎస్సై జ్యోతి బాస్ చెప్పారు. సదరు నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించకపోవడంతో నగదును సీజ్ చేసి ట్రెజరీలో జమ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో మున్సిపల్ మేనేజర్ కేవీ రమణ, ఎఫ్ఎస్‌టీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### యోగాతోనే ఆరోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న దూలం నాగరాజు

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** యోగాతోనే ఆరోగ్యమని వాకర్స్ అధ్యక్షుడ దూలం నాగరాజు అన్నారు. ఆయన అధ్యక్షతన ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ నెలవారి సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. వక్తలు మాట్లాడుతూ ప్రతి ఆదివారం స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు అందజేశారు. యోగా తరగతులకు అందరు హాజరకావాలని కోరారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడ కేవీ కృష్ణారావు, కార్యదర్శి గురుమూర్తి, కోశాధికారి మల్లారెడ్డి సారధి, అనిల్, రాగిరెడ్డి నాగ వర ప్రసాద్, ప్రవా శ్రీనివాస్, మాకా శ్రీనివాసరావు, పి.కుమారస్వామి పాల్గొన్నారు.

### ఆహార నియమాలు పాటించండి



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** ఆహార నియమాలు పాటిస్తు, తగిన వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం అధ్యక్షుడు వంగపండు రామ్మోహన్‌రావు అన్నారు. మారిశెట్టి సత్యనారాయణరాజు ఆర్థిక సహకారంతో కడకట్ల జనతా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం ఉచిత సుగర్ రక్త పరీక్షల వైద్య శిబిరం జరిగింది. లయన్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు శిబిరాన్ని ప్రారంభించారు. 108 మందికి రక్త పరీక్షలు జరిగాయి. హాజరైన వారికి పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చిన్నం జగదీష్, డాక్టర్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, దాట్ల లక్ష్మీపతిరాజు, సుంకర శ్రీనివాస్, పడాల మహేశ్వరరావు, బీహెచ్ మహాలక్ష్మి, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఆంజనేయ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీలో చేరిన చిక్కాల



తణుకులో చిక్కాల సూర్యనారాయణకు పార్టీ కండువా వేసిన మంత్రి కారుమూరి

**తణుకు అర్బన్:** తణుకు పట్టణ కార్పెంటరీ సంఘం కోశాధికారి చిక్కాల సూర్యనారాయణ మంత్రి కారుమూరి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఇటీవలే టీడీపీలో చేరిన సూర్యనారాయణ ఆ పార్టీలో ఇమడలేక వైఎస్సార్ సీపీలో చేరడంతో మంత్రి కారుమూరి సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువా వేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పైబోయిన ఏసుబాబు, గోడి నాగబాబు, గెద్దాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు పౌష్టికాహారం పంపిణీ



దివ్యాంగులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల శిక్షణా కేంద్రంలో ప్రపంచ ఆటిజం దినోత్సవం లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జోన్ చైర్మన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు సౌజన్యంతో దివ్యాంగులకు వివిధ సేవలు, పౌష్టికాహారం అందజేశారు. అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుని ఎం.చంద్రకుమారి, సభ్యులు ఆంజనేయస్వామి, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రాజు, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### యూనియన్ బ్యాంకు ఏజీఎంగా గూడెం మహిళ

**తాడేపల్లిగూడెం:** యూనియన్ బ్యాంకు ఏజీఎంగా పట్టణానికి చెందిన అడపా లక్ష్మీతులసీ ఎంపికయ్యారు. స్కేల్ వీ అధికారిగా ప్రమోషన్ కోసం బ్యాంకు నిర్వహించిన పరీక్షలో జాతీయ స్థాయిలో ఆమె ప్రథమ ర్యాంకు సాధించారు. పదోన్నతికి సంబంధించి మార్చి 31న ఆదేశాలు అందుకున్న ఆమె బుధవారం విధుల్లో చేరనున్నారు. పట్టణంలో స్టడీ సర్కిల్‌ను 27 ఏళ్లుగా నిర్వహిస్తున్న డీఎస్ఆర్ సతీష్ సతీమణి అయ్యిన లక్ష్మీతులసీ 1999లో కార్పొరేషన్ బ్యాంకులో క్లర్కుగా ఆమె చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ఏజీఎం స్థాయికి చేరుకున్నారు.

# జగన్ సీఎంగా ఉంటేనే సక్రమంగా పథకాలు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం అర్బన్ :** లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటామని తెలిపారు. గతంలో ఆటో స్టాండులు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన కొట్టు సత్యనారాయణ తమకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆటోలను నిలుపుకొనేందుకు స్టాండులు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి ఆయా స్టాండులను ఆటోలను నిలుపుకొనేందుకు వినియోగించుకొంటున్నామన్నారు. ఆటో వర్కర్లు, డ్రైవర్లకు ఎప్పుడు ఏది అవసరమొచ్చినా తమకు ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అండగా నిలిచారని చెప్పారు.

**ఎల్లప్పుడూ అండగా ఉన్నాను**

తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికీ కార్మిక, శ్రామికులకు అండగా నిలిచానని భవిష్యత్తులోను అండదండలు అందిస్తానని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కార్మికులకు, శ్రామికులకు సంక్షేమం అందించడమే పరమావదిగా పాలన చేశారన్నారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి ఏడాది రూ.10వేలు ఆటో ఓనర్ల ఖాతాలకు అందజేశారన్నారు. చంద్రబాబు కుట్రలను రాష్ట్రంలోని ఏ వర్గం వారు పట్టంచుకోవడంలేదని మంత్రి కొట్టు విమర్శించారు. అప్పడా వైస్ ఛైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో పాఠశాల, కాలేజీలకు ఆటోలో ప్రయాణించడం ఒక తీపి గుర్తుగా ఉందన్నారు. నేటి సమాజంలో ప్రతి సామాన్యులకు ప్రయాణాలు, ఇతర అవసరాలకు రాకపోకలు సాగించేందుకు ఆటోలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న ఆటో ఓనర్లు, వర్కర్లకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన చెందారన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్మికులకు, శ్రామికులకు అన్ని వేళలా అండగా నిలచే పార్టీ వైఎస్సార్ సీపీ పార్టీ అని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారిద్దరిని గెలిపించి సంక్షేమం, అభివృద్ధిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు మద్దా శ్రీను, బాబూరావు, వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, మానికొండ వెంకటేశ్వరరావు, ఆటో డ్రైవర్లు, ఓనర్లు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మాటికీ పేదలపై కక్ష సాధింపే

**అత్తిలి:** వృద్ధులు, వికలాంగులకు వలంటీర్‌ల ద్వారా ఇంటివద్దకే ఫించన్ ఇవ్వకుండా నిలుపుదల చేయడం ముమ్మాటికీ కక్ష సాధింపేనని మండల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం అత్తిలిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన నిమ్మగడ్డ రమేష్ ద్వారా కోర్టులో పిటిషన్ వేయించి ఎన్నికల కమిషన్ ద్వారా వలంటీర్లు పింఛన్లు అందజేయకుండా చేయించారన్నారు. మరో పక్క రేషన్ సైతం వలంటీర్ల ప్రమేయం లేకుండా చంద్రబాబు అడ్డుకున్నారని దుయ్యబట్టారు. గతంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వలంటీర్ వ్యవస్థను విమర్శించారని, ఇప్పుడు తాము అధికారంలోకి వస్తే వలంటీర్లను కొనసాగిస్తామని చెప్పడం వారి రెండు నాల్కల ధోరణిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు పథకాలపై కక్షకట్టి ఆపివేయించిన చరిత్ర చంద్రబాబుకు ఉందన్నారు. చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మవద్దని, వలంటీర్ల ద్వారా ఇంటివద్దకే పింఛన్ పంపిణీని అడ్డుకున్నది చంద్రబాబేనని ప్రజలకు తెలియజేయాలని పైబోయిన సత్యనారాయణ కోరారు.

## 6న తణుకులో కాపులతో ముద్రగడ ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ

**అత్తిలి:** తణుకు పట్టణంలో ఈనెల 6వ తేదీన కల్యాణ మండపంలో జరిగే కాపుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం హాజరుకానున్నారని, మండలంలో గల కాపులంతా ఈకార్యక్రమానికి హాజరుకావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ కోరారు. మంగళవారం అత్తిలిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావును, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం అత్తిలి తెనుకులవారికళ్లం నుంచి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, మద్దాల శ్రీనివాస్, ఆకుల చినబాబు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులపై జాగ్రత్తలు తీసుకోవాలి



అత్తిలి పీహెచ్‌సీలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ ప్రమోదకుమారి

**అత్తిలి:** ప్రసవం అనంతరం తల్లీబిడ్డ సురక్షితంగా జీవించాలంటే వైద్యుల సలహాలు సూచనలు విధిగా పాటించాలని తణుకు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ బి ప్రమోదకుమారి అన్నారు. మంగళవారం అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి మాట్లాడుతూ లబ్ధిదారుల గృహ సందర్శనకు వెళ్లినప్పుడు ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన కల్పించాలన్నారు. సూపర్ వైజర్ కె కుమారి మాట్లాడుతూ కిశోర బాలికల అవగాహన కార్యక్రమాలు విరివిగా జరపాలని, గల్ఫ్ దేశాలకు వెళ్లిన తల్లిదండ్రుల పిల్లలను తరచుగా సందర్శిస్తూ ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకుని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణులు, రక్తహీనతతో ఉన్న గర్భిణులు, బాలింతల వివరాలను తమకు తెలపాలని కోరారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయడం వల్ల తల్లి, బిడ్డ మరణాలను తగ్గించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సి మురళి, హెచ్ఈ జి ప్రమీలాదేవి, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం పవన్ కల్యాణ్ బ్లేడ్ బ్యాచ్ నాటకం



చీకటిమిల్లి మంగరాజు

**తణుకు అర్బన్:** చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టులు చదివే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తనపై బ్లేడ్ బ్యాచ్ దాడిచేసే అవకాశం ఉందని ఆరోపించడాన్ని ఖండిస్తున్నట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చీకటిమిల్లి మంగరాజు అన్నారు. తణుకు హౌసింగ్‌బోర్డు కాలనీలో మంగళ వారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లేడ్ బ్యాచ్ వ్యవహారాన్ని ఎందుకు తెరపైకి తీసుకువచ్చారో అర్థంకావడంలేదని లేదంటే ఇలాంటి దాడులు తానే చేయించుకుని సానుభూతి పొందాలనే ఆలోచన ఉందో తెలియాల్సి ఉందన్నారు. పిఠాపురంలో ప్రజలను నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఇది అడగడంకాదు అభ్యర్థిస్తున్నానంటున్న దిగజారుతున్న తీరు చూస్తుంటే తన ఓటమిని ముందుగానే పవన్ కల్యాణ్ గమనించి ఉంటాడని ఎద్దేవా చేశారు. గతంలో భీమవరం, గాజువాకలో ఓటమిపాలైన పవన్ కల్యాణ్ ఈసారి తన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్న పిఠాపురాన్ని ఎంచుకోవడం తీరా అక్కడకూడా ఆయనకు వ్యతిరేకపవనాలు వీస్తుండడంతో దాడులుజరుగుతాయని సానుభూతికోసం ప్రయత్నిస్తున్నట్లు విమర్శించారు.

## వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



తన రాజీనామా పత్రాలను మండల కార్యాలయం వద్ద చూపుతున్న దర్శిపర్రు గ్రామ వలంటీర్లు

**పెంటపాడు:** అవ్వా తాతలకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ ఇవ్వలేని తమ విధులు వ్యర్థమని దర్శిపర్రు గ్రామ వలంటీర్లు భావించి మంగళవారం తమ పదవులకు మూకమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ వలంటీర్లు ఏపూరి దుర్గ, పంతం అనంతలక్ష్మి, యుందం గాంధీ, కింతాడ ప్రశాంతి మాట్లాడుతూ ఇప్పటి వరకూ నెలలో ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ అందించామని వారన్నారు. ఎన్నికల కమిషన్, ప్రతిపక్ష పార్టీల ప్రోద్బలం వల్ల తమకు ప్రజలకు సేవలందిచే ఇచ్చే అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందన్నారు. దీనికి తీవ్రంగా మనస్తాపం చెందుతున్నామన్నారు. ఎందరో పేదలు పింఛన్ సొమ్ముపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రెండు రోజులుగా పింఛన్ సొమ్ము కోసం లబ్ధిదారులు మా చుట్టూ తిరగడం ఎంతో బాధ కలిగించిందన్నారు. దీంతో మనస్తాపంతో చెంది తమ వలంటీర్ల విధులకు రాజీనామాలు చేశారని వాటిని తక్షణ ఆమోదించాలని ఎంపీడీవోను కోరినట్లు తెలిపారు. ఇప్పటికి 19 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలు సమర్పించారు. రోజోయే రోజుల్లో మరింత మంది రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈ సందర్భంగా తామ రాజీనామాలను మండల కార్యాలయం వద్ద మంగళవారం వారు చూపారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు తోలేటి దుర్గాభవాని, సుంకర తనూజ, స్వర్ణకుమారి, ములపర్తి రేవతి, మాతంగి కుమారి, గుండుమోగుల వాసు, కొల్లి ప్రియాంక, పాలూరి మణికంఠేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** వలంటీర్ ఉద్యోగాలకు రాజీనామ చేసిన ఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక 14వ వార్డు వలంటీర్ సీరుకొండ దుర్గా ప్రసాద్, 19వ వార్డుకు చెందిన వంకా మోహన్‌సాయి కృష్ణలు మంగళవారం తమ రాజీనామాలు మున్సిపల్ కమిషనర్ శామ్యూల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం తీసుకుంటూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్నామన్నారు. మమ్మల్ని ఏదో ఒక పార్టీకి చెందిన వ్యక్తులుగా కొన్ని రాజకీయ పార్టీలు మా మీద ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

**అత్తిలి:** గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తున్నామని అత్తిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె నాగరాజు అన్నారు. మంగళవారం అత్తిలి మండలం తిరుపతిపురం గ్రామ సచివాలయంలో 2వ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 394మందికి వైద్య సేవలు అందజేశారు. వైద్యులు డాక్టర్.పి కోటేశ్వరరావు, డాక్టర్ రఘువీర్, కంటి నిపుణుడు ఎస్ రామిరెడ్డి, హెచ్‌వీ పి అమ్మాజీ, హెచ్ఎస్ ఎన్ వెంకట్రావు, ఎంపీహెచ్ఏ జెవిస్ గనిరాజు, ఎంఎల్‌హెచ్‌పీ ఎం సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

ఎన్నికల శంఖారావంలో మంత్రి కారుమూరి



ఎన్నికల ప్రచారంలో విద్యార్థినితో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

**తణుకు అర్బన్:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. తణుకులో ఎన్నికల శంఖారావంలో భాగంగా కప్పల వెంకన్న సెంటర్‌లో మంగళవారం 18, 22వార్డులకు సంబంధించి మంత్రి కారుమూరి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమంతో ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక శాతం తగ్గిందని ప్రజలకు గుర్తు చేయాలని సూచించారు. చంద్రబాబు హయాంలో 16వ స్థానంలో ఉండే విద్యారంగం దేశ వ్యాప్తంగా నేడు ఒకటవ స్థానానికి చేరిందని అన్నారు. ప్రజలందరికీ సంక్షేమం, అభివృద్ధిపై అవగాహక కల్పించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

**చంద్రబాబు కారణంగా ఇంటికి రాని పింఛను**

రాష్ట్ర వ్యాప్తంగా అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలకు ఒకటవ తేదీన అందాల్సిన పింఛన్లు ప్రతిపక్షనేత చంద్రబాబు కారణంగా ఇంటిగుమ్మంలోకి రాకుండాపోయాయని అన్నారు. అవ్వాతాతలపై చంద్రబాబు కక్షకట్టాడని, ఆ కుళ్లుపోతుతనంతో వలంటీరు వ్యవస్థను ఎన్నికల సమయంలో విధులకు హాజరుకాకుండా పిటిషన్ వేసి అడ్డుకున్నాడని విమర్శించారు. వృద్ధుల శాపనార్థాలతో వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కో బంగాళాఖాతంలో కలసిపోవడం ఖాయమని అన్నారు. అనంతరం రెండు వార్డుల్లోను ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి అసెంబ్లీకి తనను, లోక్ సభకు గూడూరి ఉమాబాలను గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, సప్పా బల రామకృష్ణ, వన్నెంరెడ్డి వీరవెంకట సత్యనారాయణ రాజా, గెద్దాడ శ్రీకాంత్, షేక్ సలీం, నాగిరెడ్డి, చౌటిట్టి లలితా శంకర్, కారుమంచి యోహాన్, తాటిపర్తి వాసు పాల్గొన్నారు.

**మంత్రి కారుమూరికి రాఖీలు కట్టిన మహిళలు**

**తణుకు అర్బన్:** సంక్షేమ పథకాలతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వానికి మహిళలంతా అండగా ఉంటామని తెలుపుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తణుకులో మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు పార్టీ మహిళలు రాఖీలు కట్టారు.



తణుకులో మంత్రి కారుమూరికి రాఖీలు కడుతున్న మహిళలు

తమతో పాటు స్థానిక మహిళలను సైతం చైతన్యవంతం చేసేలా ప్రభుత్వానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ముందుగా మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మహిళలతో మంత్రి కారుమూరి సమావేశమయ్యారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల ప్రచారంతో పాటు ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి రుహిన్సీ లారెన్స్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవల్లి జానకి, నియోజకవర్గ మైనారిటీ సెల్ మహిళాధ్యక్షురాలు ఫహీమా తదితరులు పాల్గొన్నారు.

**గోడి నాగబాబును సత్కరించిన మంత్రి కారుమూరి**

**తణుకు అర్బన్:** వైఎస్సార్ సీపీ టీయూసీ కార్యదర్శిగా ఎన్నికైన తణుకుకు చెందిన గోడి నాగబాబును మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సత్కరించారు. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన ఉత్తర్వుల ప్రకారం మంత్రి కారుమూరి ఈ సత్కారం చేశారు. రానున్న ఎన్నికల సమయంలో కీలకంగా పని చేసి పార్టీ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, నాయకులు నమ్మి వాసు తదితరులు పాల్గొన్నారు.



27వ వార్డులో 108 సంవత్సరాల వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

**వృద్ధురాలికి అండగా మంత్రి కారుమూరి**

**తణుకు అర్బన్:** తణుకు 27వ వార్డుకు చెందిన 108 సంవత్సరాల వృద్ధురాలు సారమ్మకు సాంకేతిక కారణాలతో ఇటీవల పింఛను నిలిచిపోవడంతో ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు స్పందించారు. ఆపదలో ఉన్న వారందరికీ జగన్ ప్రభుత్వం అండగానే నిలబడతుందని చెబుతూ, తక్షణమే వృద్ధురాలికి పింఛను ఇప్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫోన్‌లో సమస్యను తెలపగా వెంటనే ఈ నెల నుంచి పింఛన్ సొమ్మును అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. దీంతో వృద్ధురాలి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇష్టపడి చేసే దానిలో సంతోషం ఉంటుంది



విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న దృశ్యం

**తాడేపల్లిగూడెం (టీటీసీ):** ఇష్టపడి చేసే పనిలో సంతోషం ఉంటుందని ప్రముఖనవలా రచయిత డా.యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో స్పెక్టర్ 2 కే24 పేరుతో నిర్వహించనున్న రెండు రోజుల సాంకేతిక ఉత్సవాన్ని మంగళవారం యండమూరి ప్రారంభించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఏ పనిచేసినా ఇష్టపూర్వకంగా చేసినప్పుడే దాని ఫలితాన్ని సంతోషంగా ఆస్వాదించగలమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న విషయాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మెరిట్ సాధించిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక వర్గం అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కె.వెంకట రామకృష్ణారావు, కోశాధికారి బాల కాశయ్య, డైరక్టర్ చెక్కా అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నకర్, డాక్టర్ రాంబాబు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు



తణుకులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నాయకులు

**తణుకు అర్బన్:** భారత దేశంలో తొలి బహుజన రాజ్యాధికారం చేపట్టిన గౌడల ఆరాధ్యదైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా మంగళవారం తణుకు కొమ్మాయిచెరువు గట్టు ప్రాంతంలోని ఆయన విగ్రహానికి గణపతి గౌడ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం తణుకు నియోజకవర్గ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు మాట్లాడుతూ గౌడల ముద్దుబిడ్డ పాపన్న మహారాజ్ 16వ శతాబ్దం నాటి విప్లవ యోధుడని బడుగులపాలిట దైవంగా పరిపాలించిన చక్రవర్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రేలంగి శ్రీనివాసరావు, కట్టా రాజేష్, మారిశెట్టి కొండయ్య, వెలిగట్ల పెద్ద, పల్లి వెంకటేశ్వర్లు, కట్టా సుబ్బారావు, వీరమల్లు ఫణీంద్రకుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.